# మారవలసిన వెంకట్రావులు

(కథానిక)

వెంకట్రావు తన యింటిలో ఫైల్స్ మధ్య కూర్చొని వాటిని పరిశీలిస్తూ రిమార్కులు వ్రాస్తున్నాడు. పిల్లలవలన తన పనికి అంతరాయం కలుగకుండా గది తలుపులను బంధించి ముందే జాగ్రత్తపడ్డాడు. అయినా పిల్లల అరుపులు ఏడ్పులు వాళ్లని జయలక్ష్మి గదమాయించటం అతని యేకాగ్రతను అప్పుడప్పుడు చలింపజేస్తూనే ఉన్నవి. లాంతరు కూడా కొడికట్టి అతనిపై పగ సాధిస్తూంది. ప్రతి నిమిషానికి వత్తి కిందికి దిగిపోవటం అతడు పైకి తిప్పటం జయలక్ష్మిమీద అతనికి పట్టరాని కోపం వచ్చింది. లాంతరునైనా శుభ్రంగా వుంచకపోతే ఎట్లా? విసుగుతో సిగరెట్ ప్యాకెటుకోసం నలువైపులా చూశాడు. ఫైళ్ళు తలక్రిందులు చేశాడు. కనబడ లేదు. జోబీ తడుముకున్నాడు. అతని గుండె గుభేలు మన్నది. జోబీలోని సామగ్రినంతా బయటికిలాగి అతి నిశితంగా పరిశీలించాడు. లేదు. లేచి కొంకిదగ్గరకెళ్లి కోటు జోబీలన్నీ వెదికాడు. వుహూ. వుంటేగా కనబడటానికి. వెంకట్రావు అలిసిపోయాడు. రేపు పొద్దుటిలోగా పని కాకపోతే చీవాట్లు తప్పవు అన్నట్లు అసహ్యంగా ఫైళ్ళనంక చూశాడు. సిగరెట్లున్నప్పుడు వాటిని త్రాగకుండా గడపొచ్చేమోగాని అవి లేవని తెలిసినప్పుడు మాత్రం పూర్తిగా తోచదు. ఏదో అర్థంకాని బాధ గుండెల్ని దహించివేస్తూంది. వెంకట్రావు మరలా వెదకటం ప్రారంభించాడు. ముచ్చెమటలు పోసినై. విసుగు జాస్తయింది. కాని సిగరెట్ ప్యాకెటు మాత్రం కనబడలేదు. ఇన్ని అననుకూల పరిస్థితులు ఒక్కసారి తనపై దాడిచేయటంవల్ల పనిఅయ్యే అవకాశం ఏమాత్రం లేదని అతనికి తోచింది. ఆఫీసరు తన మిడిగుడ్లతో తనముందున్నట్లు ఫీలై వులిక్కిపడ్డాడు. గదిలో పచార్లుచేస్తూ సిగరెట్లు సంపాదించే వుపాయం ఆలోచించసాగాడు. వెంకటచలం తప్ప తనకు అప్పిచ్చే వుదారుడెవరూ లేరు. ఇంటి చుట్టుపక్కలుండే బంకు యజమానులకు తనపై సదభిప్రాయం పోయి నెలకుపైగా అయింది. డబ్బులు కూడా యింట్లో వున్నట్లులేదు. కోటుజోబీలో అర్థణామాత్రంవుంది. బీడీలైతే నాలుగు వస్తాయి కాని తన కెప్పుడూ అలవాటులేదు. అయినా బండెడు చాకిరి ముందుపెట్టుకొని ఒక ప్యాకెటు అయినా సిజర్సు లేకపోతే. తలుపుగడితీస్తూ—

"శీనూ—వోరే!" అని పిలిచాడు.

"ఏం! నాన్నా!"

"వెంకటచలం బంకుదగ్గరికి పోయి ఒక సిజరు ప్యాకెటు పట్టుకరా".

"ఇంతపొద్దుపోయినాక బంకు వుంటుందీ?"

"ఎంత పొద్దురా ఏడున్నరకూడా కాలేదు"

"వాడిస్తాడో యివ్వడో"

"యిస్తాడు పోరా వెధవ సందేహాలు"

"చాలాదూరం నాయనా, చీకట్లుంటాయి"

"ఇంత పిరికి వెధవ్వైపోతున్నావేమురా. పల్లెటూళ్లో భయముంటావు. మెల్లగా మీ అమ్మ వింటే రచ్చచేస్తుంది. త్వరగా రావాలి [illegible] ఉన్నట్లు"

జయలక్ష్మి పిల్లలకు పక్కవేస్తూ యీ మాట విన్నది. శీను గొణుక్కుంటూ వెళ్లాడు. వెంకట్రావు వాడు వెళ్లిపోవటంచూచి తృప్తిపడి తలుపువేసే ప్రయత్నంలో వున్నాడు. ఇంతలో జయలక్ష్మి మాట వినబడ్డది.

"మాటిమాటికి నేను రచ్చచేస్తున్నట్లు మాట్లాడతారేం?"

వెంకట్రావు [illegible] తెచ్చుకుంటున్నానని భయపడ్డాడు.

పండితారాధ్యుల పరంధామయ్య

"అబ్బె! అబ్బే! వాడెంతకు పోకపోతేను ఆ మాటన్నాను. అయినా వాడికి పని జెప్పితే లక్షన్నర యక్షప్రశ్నలేస్తాడు. వృత్త వెధవ."

"అదేమంటె వాడిమీద పడడం" జయలక్ష్మి వెంకట్రావుండే గదిదగ్గరకు వస్తూ "అయ్యగారి సంపాదనంతా యీ బంధువులకు చాలేట్టు లేదు. ఇంట్లో మాత్రం దేనికీ యివ్వకుండా నన్ను లేపుతూండడం, పాలమనిషి దినమూ బాగా లేకుండా పీడిస్తూంది. ఆ సూరమ్మదగ్గిర అప్పుడే యిచ్చేట్లు చెప్పిస్తిరి. ఇప్పటికి దానికి అతీగతీ లేదు. నాకు మాత్రం బలే అసహ్యమేస్తుంది మీకెట్లుందో కాని."

"ప్రతిదానికీ యీలా బేజారైతే ఎట్టానే? అడుగుతారు. డబ్బివ్వాల్సినపుడు అడగరేం? ఇస్తామని జెప్పాలి. అంతే."

"ఒకసారా రెండుసార్లు?"

"ఓహో! అవసరం వచ్చినపుడు ఎన్నిసార్లయినా చెప్పకోవాలి. వాళ్లడుగుతున్నారు, వీళ్లడుగుతున్నారు, నాకు తలగొట్టేసినట్టుంది, అంటేమాత్రం లాభం లేదు. యీరోజుల్లో సంసారం చేసేవాళ్లకి పొదుపరితనం ఎంత అవసరమో గుండె నిబ్బరంకూడా అంతే అవసరం. వూరికే కంగారుపడి యేమీ లాభం లేదు. ఇదంతా నీకెందుకు. "నాకు తెలియదు. అయ్యగారిని అడగమ"ని ఒక్కమాట చెప్పరాదూ?"

"ఇక అదూ లేదే అంటాను. లేకపోతే నా కెందుకీ లేనిపోని రగడ. అసలొకరిచేత అడిగించుకోటం అంటే నాకు చచ్చినంత పనవుతుంది."

"ఆపని చేశావంటె నన్ను రక్షించినట్టే. అప్పులోళ్ల పీకుళ్లకంటె నీవు చేసే హంగామాకు డంగైపోతున్నా. అప్పులోళ్లను చల్లపరచి పంపటంకూడా యీ కాలంలో ఒక ఆర్ట్. అది అందరికీ లభ్యం కాదులే. నే తెచ్చిన బాకీ లేమో చెడిచప్పుడుండవు. కర్మచాలక నీచేత ఎక్కడన్నా తెప్పిచ్చానా తద్దినం కొనితెచ్చుకున్నట్టే."

"మీ ప్రజ్ఞను మీ రెంత పొగుడుకున్నా ఒకసారిచ్చిన వాళ్లు రెండోసారి మిమ్మల్ని చెంతకు రానిస్తారూ?"

"అది తర్వాత విషయం. అసలీ అప్పులన్నీ ఒక్కసారి యెగిరిపొయ్యే యోగం వచ్చిందిలే."

"ఏమిటండి ఆ యోగం కాస్త వినిపించండి, సంతోషిస్తాను."

"ముందు మనం యితర్లకి ఎంతివ్వాల్సి వుంటుందో చెప్పు. షుమారుగా [illegible]టుంది."

"గుడ్డలంగడిలోదికూడా కల్పుకుంటె పాతిక తక్కువ రెండుంటుంది. మీ బాకుల్లో ఎంతుందో నాకేం తెలుసు."

"నా బాకీల సంగతి నీకెందుకే? అదటు వుండనీ. రెండు మూడు రోజులలో ఫైసలు చేస్తానండు. ఒకచోట వక కాగితం రావాలి. బహుశా రేపే రావచ్చు."

"మొదట పూర్తిగా కాగితం. తర్వాత ఆర, అటుపైన పాతిక, తీరా వచ్చాక ఏ పదో వుంటుంది."

"అబ్బె! యిదలాంటి బాపతు కాదులె. తప్పక వచ్చినట్టు యిచ్చితీరాలి. టల్లు చేతిలో పడితేసరిగా వాడి పనయ్యేది" దూపాయను మోగిస్తున్నట్టు వేళ్లలో సంజ్ఞ చేశాడు వెంకట్రావు.

"ఏమో మీ మాటల్లో నాకు ఏమాత్రం నమ్మకం లేదు."

"కాస్తన్నా!"

"వుహూ! మొన్న గుడ్డలకొట్టులో ఆ వున్న కాస్తకూడా హరించిపోయింది."

"వుశ్ అదా! అదైనా ఎవరికోసం? నీకోసం కాదూ? నీ అభిమానం దెబ్బతింటుందని నల్గురిలో నీవు చులకన అవుతావని కాసూ నేనామాటన్నది. ఆ సమయంలో నేను నాదగ్గర డబ్బు లేదంటే నీవెంత బాధపడేదానివి? అదికూడా గాక మీ వదినె దగ్గరుండె."

"నేను అడిగినపుడన్నా డబ్బులేదని చెప్పకూడదూ, చీరనచ్చనట్టు తీసుకోకపోదునుగదా? వృథాగా బాకీ. అదీయిదీగలిసి తాటికాయంత అయిపోయింది."

"గుడ్డలు కొనటంలో నీవూ నీ వదినె పోటీ పడతుంటిరి నేను ముందుగా డబ్బులేదని చెప్పినా నీవు పడే అవస్థ నాకు తెలుసు. నీవు

ముఖం ముడుచుకోని కూర్చుంటే యిక నాకు దిక్కు?"

"సరేలెండి మూతి ముడిచాను. ప్రతిదానికీ నేను ముఖం ముడుచుకుంటున్నట్లు" జయలక్ష్మి పెదవులపై చిరునవ్వు తళుక్కుమంది. హఠాత్తుగా వెంకట్రావుకు భార్యలో అందం కనబడ్డది.

"నీకు అర్థం కాటంలేదు జయా! నిరాశా నిస్పృహాలలో ఘోరంగా యీదే యీ జీవితానికి ఏదైనా వెలుగు కనిపించిందంటే అది నీ చిరునవ్వే! కాని నిత్యం సీరియస్ గా వున్న ముఖం చూడాలంటే నాకు భయం."

"వుడుకుంటుంది లేండి భయం నేనంటున్నా పీక్కు తినే రాక్షసినయితేను. యీ కొంపలో యేది లేకపోయినా అవసరమేది లేనా మీరా? మీకేం మహారాజులు. వుండే అప్పులు చాలక ఆ చీర వొకటి."

"అదే వద్దంటున్నా! ఎందుకలా ప్రతి దానికి జేజారైపోతావ్. జరిగిపోయిందేదో జరిగిపోయింది. పెధవ యాభై రూపాయల కోసం మూడురోజులు కొంపంతా నరకం చేశావ్. మళ్లా అప్పుడప్పుడు నా ప్రాణాలు తీస్తున్నావ్. తీర్చేవాణ్ణి నేనుండగా నీకెందుకు? అయ్యే ఖర్చులో ఆ చీరకు పెట్టిన యాభై కూడా ఒకటనుకుందాం. నెలపెట్టూ ఒక పంద వస్తుందిగా? ఈ వేళ నే గుంజేవాణ్ణి, యింతలో ఆఫీసరు పిల్చాడు"

"ఏమిటో ఆ తీసుకోటంలో గూడ కొంచెం జాగ్రత్తగా వుండండి. రోజులు చూస్తుంటే"

"అబ్బే! నాకింతమాత్రం తెలియదూ? రంగడు తెలివితక్కువ వెధవ కాబట్టి దొరికాడు."

"పాపం! ఆ నువకీ నౌకరు పోయిందటగా."

"నౌకరూ? యింకా జైల్లో పడకుండా తప్పించుకున్నాడు అదెంత నేలు?"

"ఏమిటో నాకు చాలా భయమేస్తూందండీ. మీరు మాత్రం ఆమాదిరి ఎందుకు తీసుకుంటారు."

"వాశ్! అసలుకే ఎసరు పెట్టావే? తీసుకోకుంటే యీ ముష్టి జీతపు రాళ్లు ఎక్కడ కొస్తాయ్. బియ్యపు నూకలకన్నా రావే? ఇకపై నటనంతా?"

"అయితే యింతేనంటారా?"

"లేకుంటే గత్యంతరం? నాకు మాత్రం ఈ వెధవ పనులంటే యిష్టమా? తప్పనిసరి కాబట్టి చేస్తున్నా గాని".

"ఏమోనండి నాకు మాత్రం చాలా భయమేస్తూంది"

"అబ్బే! భయమా? ఇప్పట్లో భయపడ్డామా క్లోజ్. ఓడ మునిగిందన్న మాటే. ఏమాత్రం సంకోచం, దయ, తారతమ్యం లేకుండా గుంజితేనే యిప్పుడు మనం బ్రతకగలిగేది. జయా! నీ నొకటే మాట చెపుతున్నా! ప్రతి స్వల్ప విషయానికి వులిక్కిపడకోయ్. ఎన్. జి. వో. పాలిటబడి కూడా [illegible] మాత్రం తెలియక పోవటం. అబ్బెబ్బే! లాభం లేదు. ఇంతెందుకు పాలమనిషి డబ్బివ్వందంటే నీకు పడ బుట్టె. ఏది నా యెదుటికి రమ్మను. అటువంటి సైన్యం అక్షౌహిణులొచ్చినా."

"మొండికి బద్ధకాడికి."

"ఎవరికోసమే యీ మొండి. నా జయకోసం- నా బిడ్డలకోసం, వాళ్ళ బ్రతుకు కోసం, నాకేం. ఏ హోటల్లో వుండినా—"

"ఈ బుకాయింపులు మాత్రం నేర్చారు. మొన్న గుంటూరులో నాలుగు రోజులుంటే నాకీ హోటలు మెతుకులు పడలేదు. బాబు చూచిన తక్షణం..." జయలక్ష్మి ఫక్కున నవ్వింది.

"నీకేలా వుంటుందో కాని- నాకు మాత్రం జయా! నీవు లేని యీ గృహం శూన్యం. పోట్లాడుకున్నా నిమిషానికి పదిసార్లు మూతి ముడుచుకొన్నా—"

"ఇక చాలు. మీరు మాత్రం ఘూం ఘాంలు చెయ్యం దెప్పుడు—"

"అబ్బే! మాట వరసకన్నా గానీ యింతకు నీ కుమారరత్నం యింకా రాలేదే- సిగరెట్టు పిచ్చి జాస్తయింది."

"అది కాల్చి ప్యాకెట్టేనా?"

"ఏది?"

"అదేంటి ఆ లాంతరు నద్ద"

"అరే దానికోసం యిల్లంతా గాలించా. కాగితాలు చూడు ఏలా చిల్లాపల్లా చేశానో?"



“అంథిమా”లో నిమ్మి

“ముందు పెట్టుకోకే? నన్నంటూరే వాళ్ళు అనవసరంగా కంగారు పడతానని, మర్చిపోకే మంటూరు”

“ను వెర్రిదానవైతేనుండనే గాని వెళ్తానంది ఏడిస్తేనా? పైగా ఆఫ్ఘేట్ రెటు లాందరు కేసిడలో వుండె. కొంచెం ఆ లాందరు మరామత్తు చేయ కూడదూ? ఇక గాత్రంతా ఈ ఫైల్స్‌తో కుస్తీ పట్టాలనే” సిగరెట్టు కాల్చి పొగ వదలాడు వెంకట్రావు. జయలక్ష్మి లాందరును తీసుకపోయింది బాగు చేయటానికి. ఇంతలో శీను సిగరెట్ ప్యాకెట్ తీసుకొచ్చాడు.

“ఏంరా యింత సేపు?”

“నే నెక్కడ అగనుకూడా లేదే? తీసుకొని వస్తున్నా” యీ మాటంటూ వాడు లోపలకి వెళ్ళాడు.

జయలక్ష్మి లాందరు తెచ్చి వెంకట్రావు ముందు పెట్టి వెనక్కు మరలింది.

“అరే వెళ్ళి పోతున్నావే ఏది”

“వుశ్. వదలండీ మీది మరీను”

“కాసరితే ప్రియమేం? అయినా ఇంకెంత కాలం. ముసలితనం తొంగి చూస్తూంది”

“ముప్పై యేండ్లకే”

“ఏళ్లు తక్కువైతే కావచ్చేమో కాని భారమైన ఈ జీవితాన్ని లాగటం మాటలా? నీకు తలలో అక్కడక్కడ తెల్లవెంట్రుక లుంటుండే?”

“అంటే అన్నది లెండి అస్తమానం ఎత్తి పొడవద్దు.”

“ఛా! ఛా! నేనుమాత్రం ఏమన్నాను. దానికే యీలా కస్సుబుస్సులేం? ఏదీ! కోపం వచ్చిందీ? ఇటు చూడవూ– అమ్మ దొంగా. నేనింకా హడలిపోయాను అలక పాన్పు ఎక్కావేమోనని.

“ఇక వదలండి. లేకుంటే మీ పని యింక సాగినట్టే.”

“వెధవపని–పనిలేదే ఇది చాలదా. అరెరె, తలుపు కూడా వేస్తున్నావ్.” తలుపుచాటల జయలక్ష్మి నవ్వు. వెంకట్రావు సిగరెట్టు దమ్ము లాగి ఫైల్స్ వద్ద కూర్చున్నాడు.



“ఘుంగ్రూ”లో సుమిత్రా దేవి